ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 31.07.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వ్యవసాయం, పరిశ్రమలు, ఐటి ,ఎక్సైజ్ నూతన విధానాలను రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. గత ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఉద్యోగులకు మొదటి తేదీన జీతాలు చెల్లంచలేకపోయిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు శాసనసభలో అన్నారు.
3. పంట నష్టపరిహారానికి సంబంధించి ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించేలా విధానాన్ని రూపొందిస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు
4. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రంలోని జలాశయాల్లోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరుతోంది.

ముఖ్యమంత్రి-శాసనసభ:

రాష్ట్రంలో వ్యవసాయం, పరిశ్రమలు, IT, ఎక్సైజు విధానాలను రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. శాసనసభలో ద్రవ్యవినిమయ  బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ, రాష్ట్ర అభివృద్ధికి నిర్మాణాత్మక చర్యలు చేట్టేందుకు వీలుగా కొత్త విధానాలను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నైపుణ్యాల విశ్వవిద్యాలయంతో పాటూ, పర్యాటక హబ్ ఏర్పాటుచేయనున్నట్లు, ...ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామనీ వివరించారు. శాసనసభను తప్పుదోవ పట్టించటానికే తారక రామారావు తనకిచ్చిన  సమయాన్ని వినియోగించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో పాలన అనుభవాల తర్వాతే ప్రజలు తమకు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. బతుకమ్మ చీరల పంపిణీలో అవినీతి జరిగిందనీ, బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తమ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. MMTS ను విమానాశ్రయం వరకు కొనసాగించటానికి అనుమతి ఇవ్వలేదనీ, దీని వెనుక స్వంత ఆర్థిక ప్రయోజనాలున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ----MSL

ద్రవ్య వినియోగ బిల్లు:

మిగులు రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలుచేసిందనీ, ఉద్యోగులకు నెలలో మొదటి రోజు జీతాలు కూడా చెల్లించలేకపోయిందనీ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శాసనసభలో ద్రవ్య వినియోగ బిల్లుపై

చర్చ సందర్భంగా BRS సభ్యులు K తారక రామారావు మాట్లాడుతున్న సమయంలో ఆర్థిక మంత్రి కలుగజేసుకున్నారు. ప్రజలు తాము చెప్పిన మాటలను విశ్వసించారనీ, వారికిచ్చిన హామీలను నిలబెట్టుకుసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందనీ చెప్పారు. ప్రతిపక్ష BRS సభ్యులు గత ప్రభుత్వం గురించి గొప్పలు చెప్పుకుంటున్నారనీ, నిజానికి రాష్ట్రంలో రివెన్యూ మిగులు ఉన్న పరిస్థితిలో ఉద్యోగులకు జీతాలు ఆలస్యంగా ఎందుకు ఇచ్చారో చెప్పాలన్నారు. అంతకు ముందు తారక రామారావు ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్తితి దేశంలోని పలు రాష్ట్రాల కంటే, అలాగే కొన్ని అంశాలలో జాతీయ స్థాయి కంటే మెరుగ్గా ఉందన్నారు. ఎం ఎస్ ఎల్

సీతక్క-ద్రవ్య వినియోగ బిల్లు:

ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారనీ, ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానాన్నీ అమలుచేస్తామని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క చెప్పారు. ద్రవ్యవినిమయ బిల్లుపై శాసనసభలో చర్చ జరుగుతున్నపుడు కలుగ చేసుకుని మాట్లాడుతూ, గత పదేళ్ళలో ప్రభుత్వం మాటలు చెప్పిందే తప్ప అమలు చేయలేదని సీతక్క అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉంటే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షలాది మంది పేదలకు ఇండ్లని ఎందుకు కేటాయించలేకపోయిందో చెప్పాలన్నారు. ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెసు ప్రకటించిన అంశాలకు మరికొంత మొత్తె చేర్చి ప్రకటించినా ప్రజలు నమ్మలేదని మంత్రి అన్నారు.

MSL

గవర్నర్

తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన జిష్ణు దేవ్ వర్మ ఈ సాయంత్రం పదవీ భాద్యతలు స్వీకరిస్తారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణు దేవ్ వర్మ గతంలో త్రిపుర ఉప ముఖ్యమంత్రిగా, రాష్ట్ర ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, విద్యుత్తు శాఖల మంత్రిగా పనిచేసారు. డెస్క్

కవిత రిమాండ్

ఢిల్లీ మద్యం విధానం కేసులో నిందితురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడియల్ కస్టడీని వచ్చే నెల 9వ తేదీ వరకు పొడిగిస్తూ ఢిల్లీ రౌస్ అమెన్యూ ప్రత్యేక న్యాయస్థానం ఈ రోజు తీర్పు వెలువరించింది. ఆమెతో పాటు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో వారిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరు పరిచారు. డెస్క్

రేషన్ కార్డులు

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారందరికి త్వరలో తెల్లరేషన్ కార్డులు జారీ చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. రేపు జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై విధివిధానాలు ఖరారు చేస్తామని నిన్న శాసనసభలో ప్రభుత్వ పద్దుపై చర్చ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల హామీల మేకు తెల్లరంగు కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని, సిలిండర్ ను 500 రూపాయలకు అందచేస్తామని చెప్పారు.గత ప్రభుత్వం హయాంలో సేకరించిన ధాన్యం నిల్వలో 3 నుంచి 4శాతం కొరత కనిపిస్తోందని, దీనిపై చర్యలు తీసుకుంటామని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. డెస్క్

పంటబీమా

పంట నష్టపరిహారానికి సంబంధించి ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించేలా విధివిధానాలు రూపొందిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. గత ప్రభుత్వం నిలిపివేసిన రైతు పథకాల పునరుద్ధరణకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నిన్న శాసనసభలో చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకాలు లేని రైతులకు కూడా రుణ మాఫీ వర్తిస్తుందని, అలాంటి రైతుల ఇళ్లను అధికారులు సందర్శించి వివరాల సేకరించి రుణమాఫీని వర్తింప చేస్తారని తెలిపారు. రైతులు 2018 డిసెంబర్ 18 నుంచి గత ఏడాది డిసెంబర్ 23 వరకు బ్యాంకుల నుంచి పొందిన రుణాల ఆధారంగా రుణమాఫీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. డెస్క్

మహిళా శక్తి రుణాలు

సంగారెడ్డిలో జిల్లా మహిళా సమాఖ్య 82 వ సమావేశం ఈ ఉదయం జరిగింది. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా ఇస్తున్న ప్రత్యేక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంతకుముందు, 'వాక్ ఫర్ ఇన్నోవేటర్' ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఇంటింటి ఇన్నోవేటర్ కు దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 3 వరకు అవకాశం ఉందని చెప్పారు. పీటీసీ.. సంగారెడ్డి

సాగర్ వరద నీరు

ఎగువ ప్రాంతం నుంచి భారీగా వస్తున్న వరద వల్ల నాగార్జున సాగర్ జలాశయంలో నీటి నిల్వలు వేగంగా పెరుగుతున్నాయి.. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు ప్రాజెక్టు 10 గేట్లను పది అడుగుల మేర ఎత్తడం ద్వారా 3 లక్షల 33 వేల క్యూసెక్కుల నీటి దిగువకు వదులుతున్నారు. దీంతో ప్రస్తుతం నాగార్జునసాగర్ నీటి మట్టం 524.30అడుగులకు చేరింది.సాగర్ కుడి కాలువ ద్వారా ఆంధ్రప్రదేశ్ కు 5 వేల 944క్యూసెక్కుల, SLBC ద్వారా హైదారాబాద్ తాగునీటి అవసరాల కోసం 800 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కాగా, వరద ఉధృతి కారణంగా కృష్ణా లోతట్టు ప్రాంతాల ప్రజలతో

పాటు సాగర్ వెనుక జలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు.

పీటీసీ...నల్లగొండ

వరదలు..వాతావరణం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్నభారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం నీటి మట్టం 44.20 అడుగులుగా ఉంది. అక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక అమలు లో ఉంది. నిర్మల్ జిల్లా కడెం జలాయశయంలోకి భారీగా నీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా, ప్రస్తుతం 695.3 అడుగులకు చేరింది. జలాశయానికి 2 వేల 313 క్యూసెక్కుల వదర నీరు చేరుతుండగా, ఆరు వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

ఇలా ఉండగా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో ఒక మోస్తరు వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. డెస్క్

మిడ్ మానేరు

రాజన్న సిరిసిల్ల జిల్లా మన్వాడ వద్ద గల మిడ్ మానేరు ప్రాజెక్ట్ కు పెద్ద ఎత్తున వరద నీరు చేరుతోంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 318 మీటర్లు కాగా ప్రస్తుతం 308.46 మీటర్లకు చేరిందని అధికారులు తెలిపారు. పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 27.50 టీఎంసీలకు 9.19 టీఎంసీలుగా ఉన్నదని తెలిపారు. పీటీసీ...రాజన్న సిరిసిల్ల

స్వచ్ఛదనం-పచ్చదన

రాష్ట్రంలో వచ్చే నెల 5వ తేదీ నుంచి 13 వరకు 'స్వచ్ఛదనం-పచ్చదనం' పేరుతో పారిశుధ్య అభివద్ధి కార్యక్రమం చేపడతామని మంత్రి అనసూయ సీతక్క తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాలకు 378 కోట్ల రూపాయలు విడుదల చేశామని, అయినప్పటికి

నిధులు ఇవ్వలేదని బీఆర్ ఎస్ పార్టీ ఆరోపించడం సరికాదని అమె నిన్న శాసనసభలోఅన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే గ్రామాలపై వివక్ష నెలకొందని అన్నారు. చట్టం విరుద్ధంగా పోడు భూములు కలిగి ఉన్న వారిని నుంచి వాటిని స్వాధీనం చేసుకుంటా మని, పోడు భూములపై విచారణ జరిపిస్తామని కూడా మంత్రి చెప్పారు. డెస్క్

కాందిశీకులు

బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు, వీవింగ్ మిల్లు మూత పడిన నేపథ్యంలో వారికి రావలసిన బకాయిలు, ఇతరప్రయోజనాలపై దృష్టి సారించాలని అన్నారు. పీటీసీ...కరీంనగర్

బస్సులు

రంగారెడ్డి రీజియన్ మరో 264 బస్సులు ప్రవేవపెట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదలను పంపినట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జె.శ్రీలత తెలిపారు. రీజియన్ లో ప్రస్తుతం 316 బస్సులు నడుస్తున్నాయని, పెరుగుతున్న రద్దీ మేరకు అదనపు బస్సుల కోసం ప్రతిపాదించినట్లు చెప్పారు. కాగా, జంటనగరాల్లో 500 ఎలక్ట్రికల్ బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సిటీ రీజియన్ మేనేజర్ బి. వరప్రసాద్ చెప్పారు. డెస్క్

శిక్షణ, వైద్య శిబిరం

పోలీస్ వాహనాల నిర్వహ ణలో జాగ్రత్తగా ఉంటూ కండిషన్ లో ఉంచాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం తాడూర్ లో పోలీసు డ్రయివర్ల శిక్షణ శిబిరాన్ని, ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సహకారంతో ఏర్పాటైన వైద్య

శిబిరాన్ని  జిల్లా  ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ రోజు ప్రారంభించారు. అత్యవసర సమయాల్లో పోలీసులు ఘటనా స్థలాలకు త్వరగా వెళ్లే క్రమంలో డ్రైవర్ల బాధ్యత ఎంతో కీలకమైందని, ప్రతి డ్రైవరు కంటిచూపు విష యంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. వాహనాలను  కండిషన్ లో ఉంచుకోవాలని తెలిపారు.

పీటీసీ...రాజన్న సిరిసిల్ల